ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ.18.01.2026 సమయం. 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు పశ్చిమ బెంగాల్ అస్సాం నుంచి ఐదు కొత్త అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను జెండా ఊపి ప్రారంభించనున్నారు.
2. రానున్న నెలల్లో దక్షిణాసియాలో , ముఖ్యంగా భారత్ లో ఆర్థిక పెరుగుదల ధోరణి సానుకూలంగా ఉంటుందని ప్రపంచ ఆర్థిక వేదిక తన తాజా నివేదికలో తెలియచేసింది.
3. ఛత్తీసగఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో భద్రతా దళాలతో జరిగిన ఎదురుకాల్పుల్లో మృతి చెందిన మావోయిస్టుల సంఖ్య నాలుగుకు పెరిగింది.
4. విమెన్స్ ప్రీమియర్ లీగ్ (WPL) క్రికెట్ లో యూపి వారియర్స్ , ముంబై ఇండియన్స్ ను ఓడించింది.

**REV. EVE PM ASSAM VISIT:**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు పశ్చిమ బెంగాల్ అస్సాం నుంచి ఐదు కొత్త అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను జెండా ఊపి ప్రారంభించనున్నారు. పశ్చిమ బెంగాల్‌లోని హుగ్లీ నుంచి మూడు అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆయన ప్రారంభిస్తారు. ఈ రైళ్లు హౌరా – ఆనంద్ విహార్ టెర్మినల్ అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్, సీల్దా – బనారస్ ఎక్స్‌ప్రెస్ శాంత్రాగాచి – తాంబరం అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్.

అలాగే అస్సాంలోని నాగావన్ జిల్లాలోని కలియాబోర్ వద్ద మరో రెండు కొత్త అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను కూడా ప్రధానమంత్రి ప్రారంభించనున్నారు. ఈ రైళ్లు కామాఖ్య – రోహ్‌టక్ అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ డిబ్రూగఢ్ – లక్నో (గోమతి నగర్) అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్. ఈ కొత్త రైలు సేవలు ఈశాన్య భారతదేశం ఉత్తర భారతదేశం మధ్య రైలు అనుసంధానాన్ని మరింత బలోపేతం చేసి, ప్రజలకు మరింత సురక్షితమైన సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందిస్తాయని ఆకాశవాణి ప్రతినిధి తెలిపారు. అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రోజూ ప్రయాణించే ప్రయాణికులకు ఒక వరంలా మారింది. ప్రస్తుతం

దేశవ్యాప్తంగా 34 అమృత్ భారత్ రైళ్లు నడుస్తుండగా, ఇప్పుడు ఐదు కొత్త రైళ్ల ప్రారంభంతో వాటి సంఖ్య 39కి పెరుగుతుంది. అస్సాం, పశ్చిమ బెంగాల్ నుంచి ప్రారంభమయ్యే ఈ కొత్త రైళ్లు బిహార్, ఉత్తరప్రదేశ్, తమిళనాడు, మహారాష్ట్ర, కర్ణాటక వంటి రాష్ట్రాలకు తక్కువ ఖర్చుతో దూర రైలు అనుసంధానాన్ని అందిస్తాయి. ఇవి రైలు ప్రయాణానికి పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడమే కాకుండా, ప్రయాణికులకు సౌకర్యవంతమైన ప్రయాణ అనుభూతిని అందిస్తాయి. అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ సుమారు వెయ్యి కిలోమీటర్లకు ఐదు వందల రూపాయల చుట్టూ ఉన్న సరసమైన చార్జీతో ఎయిర్‌కండిషన్ లేని దీర్ఘదూర స్లీపర్ క్లాస్ ప్రయాణాన్ని అందిస్తుంది. పండుగ కాలాల్లో ప్రత్యేకంగా అధిక ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని రూపొందించిన ఈ రైళ్లు, ఉద్యోగాలు, విద్య కుటుంబ అవసరాల కోసం దేశంలోని వివిధ ప్రాంతాలకు ప్రయాణించే వారికి తక్కువ ఖర్చుతో మెరుగైన అనుసంధానాన్ని అందిస్తున్నాయి.

బోడో శాంతి ఒప్పందం వల్ల బోడో సమాజానికి ఎంతో లాభం చేకూరిందని, వేలాది యువత ఆయుధాలు హింసను విడిచిపెట్టి ప్రధాన జన స్రవంతి లోకి లోకి వచ్చారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ప్రధానమంత్రి నిన్న గువాహటిలోని అర్జున్ భోగేశ్వర్ బరువా స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో నిర్వహించిన బగురుంబా ద్వౌ 2026 సంప్రదాయ బోడో సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బోడో సమాజానికి చెందిన 10,000 మందికి పైగా కళాకారులు బగురుంబా నృత్యాన్ని ప్రదర్శించారు. సభను ఉద్దేశించి మాట్లాడిన ప్రధానమంత్రి, శాంతి ఒప్పందం తర్వాత బోడోల్యాండ్ టెరిటోరియల్ రీజియన్ (BTR)లో జరిగిన అపూర్వమైన అభివృద్ధిని ప్రస్తావించారు. కేంద్ర ప్రభుత్వం అందించిన 1,500 కోట్ల రూపాయల ప్యాకేజీ ఈ అభివృద్ధికి బలమని ఆయన చెప్పారు. బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని సంస్కృతులు, సంప్రదాయాలను గౌరవిస్తుందని, రాష్ట్రానికి ఇచ్చిన అన్ని హామీలను తమ ప్రభుత్వం నెరవేర్చిందని మోదీ అన్నారు. ప్రధానమంత్రి రెండు రోజుల అస్సాం పర్యటనలో ఉన్నారు. రేపు ఆయన ఒక అభివృద్ధి ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయడంతో పాటు రెండు రైళ్లను ప్రారంభిస్తారు. ఈ రోజు ఆయన నాగావన్ జిల్లాలోని కలియాబోర్ వద్ద ఉదయం 11 గంటల సమయంలో 6,950 కోట్ల రూపాయల విలువైన కాజిరంగా ఎలివేటెడ్ కారిడార్ ప్రాజెక్టుకు భూమి పూజ నిర్వహించనున్నారు. ఈ ఎలివేటెడ్ వైల్డ్‌లైఫ్ కారిడార్ జంతువుల నిరాఘాట సంచారాన్ని నిర్ధారించడంతో పాటు, మానవ–వన్యప్రాణి సంఘర్షణను తగ్గిస్తుంది. అలాగే రోడ్డు

భద్రతను మెరుగుపరచి, ప్రయాణ సమయాన్ని తగ్గించి, పెరుగుతున్న ప్రయాణికులు సరుకు రవాణాకు మద్దతు ఇస్తుంది.

NSD

## WORLD ECONOMIC FORUM- OUTLOOK:

వాణిజ్య రంగంలో ప్రతికూల పరిస్థితులు ఉన్నప్పటికీ, అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో దక్షిణాసియా ఇప్పటికీ అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ప్రాంతంగా నిలుస్తోందని, ఈ వృద్ధికి భారత్ ప్రధాన ఆధారంగా కొనసాగుతోందని ప్రపంచ ఆర్థిక వేదిక (వరల్డ్ ఎకనామిక్ ఫోరం) తాజా సర్వే వెల్లడించింది. వచ్చే వారం జరగనున్న దావోస్ వార్షిక సమావేశానికి ముందుగా విడుదలైన ఈ సర్వేలో ఇదే ముఖ్యమైన అంశంగా వేదిక పేర్కొంది. చీఫ్ ఎకనామిస్ట్స్ అవుట్‌లుక్ నివేదిక ప్రకారం, ఉపాధిపై ఉన్న పరిమితులను తగ్గిస్తూ భారత్ తన సంస్కరణల మార్గంలో ముందుకు సాగుతోందనీ. అలాగే అమెరికా టెక్నాలజీ సంస్థల పెట్టుబడులతో పాటు కృత్రిమ మేధ ( ఏఐ) స్వీకరణ వేగంగా పెరుగుతోందని నివేదిక తెలిపింది. ప్రపంచ ఆర్థిక దృక్పథం స్వల్పంగా మెరుగుపడినప్పటికీ ఇంకా అనిశ్చితితోనే నివేదిక పేర్కొంది.

NSD

## CHHATTISGARH-BIJAPUR ENCOUNTER:

ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో భద్రతా దళాలతో జరిగిన ఎదురుకాల్పుల్లో మృతి చెందిన మావోయిస్టుల సంఖ్య నాలుగుకు పెరిగింది. మృతుల్లో ఒక మహిళా మావోయిస్టు కూడా ఉన్నట్లు సమాచారం. ఎదురుకాల్పుల స్థలం నుంచి ఏకే–47 సహా రెండు రైఫిళ్లను భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నాయి. బీజాపూర్ జిల్లా పోలీసు సూపరింటెండెంట్ డా. జితేంద్ర యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం, జిల్లాకు వాయువ్య భాగంలో ఉన్న అటవీ కొండ ప్రాంతాల్లో మావోయిస్టుల ఉనికి ఉందన్న గూఢచార సమాచారంతో జిల్లా రిజర్వ్ గార్డు, కోబ్రా బెటాలియన్ ప్రత్యేక టాస్క్ ఫోర్స్‌కు చెందిన సంయుక్త బృందం గాలింపు చర్యలు ప్రారంభించింది . నిన్న ఉదయం నుంచే భద్రతా దళాలు మావోయిస్టుల మధ్య మధ్యమధ్యలో కాల్పులు కొనసాగుతున్నాయి. మధ్యాహ్నం నాటికి సంఘటన స్థలం నుంచి ఇద్దరు మావోయిస్టుల మృతదేహాలు లభించగా, అనంతరం మరో ఇద్దరి మృతదేహాలను కూడా స్వాధీనం చేసుకున్నారు. దీంతో ఇప్పటివరకు ఈ ఎదురుకాల్పుల్లో మొత్తం నలుగురు మావోయిస్టులు మృతి చెందినట్లు అధికారులు తెలిపారు.

NSD

EVE PM VISHWAKARMA HAAT:

ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం కింద కళాకారులు  శిల్పకారుల కోసం ప్రత్యేకంగా నిర్వహిస్తున్న 'పీఎం విశ్వకర్మ హాట్ 2026' ప్రదర్శనను ప్రభుత్వం ఈరోజు నుంచి జాతీయ రాజధానిలో నిర్వహించనుంది. కేంద్ర సూక్ష్మ, చిన్న  మధ్యతరహా పరిశ్రమల శాఖ మంత్రి జితన్ రామ్ మాంఝీ ప్రారంభిస్తారు. దేశంలోని సుసంపన్నమైన సాంప్రదాయ హస్తకళల వారసత్వాన్ని స్మరించడమే కాకుండా వాటిని ప్రదర్శించడమే లక్ష్యంగా పీఎం విశ్వకర్మ హాట్ 2026 నిర్వహిస్తున్నారు. జాతీయ  అంతర్జాతీయ కొనుగోలుదారులు, వివిధ రంగాల భాగస్వాములు, సాధారణ ప్రజల ముందుకు కళాకారుల చేతిపనులను తీసుకెళ్లేందుకు ఈ ప్రదర్శన ఒక ముఖ్యమైన వేదికగా నిలుస్తుంది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు  కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి 117కు పైగా కళాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు..

NSD

EVE. IMD-WEATHER:

ఈరోజు ఉత్తరప్రదేశ్ లో  దట్టమైన నుంచి  అత్యంత  దట్టమైన పొగమంచు  ఏర్పడే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. అలాగే వచ్చే రెండు నుంచి మూడు రోజుల పాటు ఢిల్లీ, హర్యానా, చండీగఢ్, పంజాబ్  బిహార్‌లోని కొన్ని ప్రాంతాల్లో దట్టమైన పొగమంచు పరిస్థితులు నెలకొనే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. జమ్మూ కాశ్మీర్, లడఖ్, ఉత్తరాఖండ్, పశ్చిమ బెంగాల్  సిక్కింలో కూడా ఇలాంటి పరిస్థితులు రేపటి వరకు కొనసాగవచ్చని తెలిపింది. ఈరోజు తూర్పు  మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్  ఒడిశాలో చలి గాలుల ప్రభావం కనిపించవచ్చని ఐఎండీ పేర్కొంది. అదేవిధంగా, వచ్చే రెండు రోజులలో వాయవ్య  మధ్య భారతదేశంలో కనిష్ట ఉష్ణోగ్రతలు సుమారు 2 డిగ్రీల సెల్సియస్ మేరకు క్రమంగా పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

NSD

వింగ్స్ ఇండియా:

ఆసియాలోనే అతిపెద్ద పౌర విమానయాన కార్యక్రమమైన  'వింగ్స్ ఇండియా 2026'ను ఈ నెల  28 నుండి 31 వరకు హైదరాబాద్‌లోని బేగంపేట విమానాశ్రయంలో ప్రారంభించనున్నట్లు పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.  ఈ కార్యక్రమం ప్రపంచ విమానయాన రంగ

భవిష్యత్తును ప్రదర్శించనుందని పేర్కొన్నారు. పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో పాటుగా , ఈ నాలుగు రోజుల కార్యక్రమంలో 20కి పైగా దేశాల నుండి అధికారిక ప్రతినిధి బృందాలు పాల్గొంటాయని తెలిపింది.

( ప్రెస్ నోట్ )

REV. WPL-CRICKET RESULT:

మహిళల ప్రీమియర్ లీగ్ ( డబ్ల్యూపీఎల్) క్రికెట్‌లో నవి ముంబైలోని డా. డీవై పాటిల్ స్పోర్ట్స్ అకాడమీలో జరిగిన మ్యాచ్‌లో యూపీ వారియర్జ్ జట్టు ముంబై ఇండియన్స్‌ను 22 పరుగుల తేడాతో ఓడించింది. 188 పరుగుల లక్ష్యాన్ని ఛేధించేందుకు దిగిన ముంబై ఇండియన్స్ నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి 165 పరుగులకే పరిమితమైంది. అంతకుముందు బ్యాటింగ్‌కు దిగిన యూపీ వారియర్జ్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 187 పరుగులు చేసింది. నిన్న మరొక మ్యాచ్‌లో అదే వేదికపై ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో తలపడింది.

NSD

REV. EVE PM ASSAM VISIT:

Prime Minister Narendra Modi has said that the Bodo Peace Accord benefited the Community immensely and thousands of youths have given up arms and violence and they have joined the mainstream. The Prime Minister Attended the Bagurumba Dwhou 2026, Traditional Bodo Cultural Programme at Arjun Bhogeswar Baruah Sports Complex in Guwahati today. On this occasion, more than 10,000 artists from the Bodo community performed Bagurumba dance. Addressing gathering, the Prime Minister highlighted the unprecedented development in the Bodoland Territorial Region (BTR) since the peace accord, backed by a 1,500 crore rupees package from the central government. Mr. Modi said that the BJP-led government respects all culture and traditions of the State and his government has fulfilled all the commitments made for the State. The Prime Minister is on a two-day long visit to Assam. Tomorrow, he will lay the foundation stone of a development project and will flag off two trains. yesterday evening Prime Minister Shri Narendra Modi attended Bagurumba dance performance in Guwahati where over 10,000 artists from the Bodo community performed. today, the Prime Minister will perform Bhoomi Pujan for the Kaziranga Elevated Corridor Project worth over Rs. 6,950 crore at Kaliabor in Nagaon district at around 11 am. The elevated wildlife corridor will ensure

uninterrupted movement of animals, reduce human-wildlife conflict. It will also enhance road safety, reduce travel time and support growing passenger and freight traffic. During the programme, the Prime Minister will also flag off 2 New Amrit Bharat Express trains - Kamakhya-Rohtak Amrit Bharat Express and Dibrugarh-Gomti Nagar Amrit Bharat Express. The Prime Minister will also address a public meeting at Kaliabor before concluding his Assam visit.

CHHATTISGARH-BIJAPUR ENCOUNTER:

In Chhattisgarh, the number of Maoists killed in an encounter with security forces in Bijapur district has risen to four. Among the deceased is a woman Maoist. Security forces have also recovered two rifles, including an AK-47, from the encounter site. Bijapur Superintendent of Police, Dr. Jitendra Yadav, said that a joint team of the District Reserve Guard, COBRA Battalion and Special Task Force launched a search operation after receiving intelligence inputs about the presence of Maoists in the forested and hilly areas of the north-western part of the district. Intermittent firing between the security forces and the Maoists had been continuing since this morning. By noon, the bodies of two Maoists were recovered from the spot, followed by the recovery of two more bodies later. With this, four Maoists have so far been killed in the encounter.

EVE. IMD-WEATHER:

India Meteorological Department (IMD) has issued an orange alert for dense to very dense fog over Uttar Pradesh tomorrow. The weather agency also forecast dense fog conditions at isolated places over Delhi, Haryana, Chandigarh, Punjab, and Bihar for the next two to three days. Similar conditions are likely to prevail over Jammu and Kashmir, Ladakh, Uttarakhand, West Bengal and Sikkim till tomorrow. IMD has said that cold wave conditions are expected in East Madhya Pradesh, Chhattisgarh and Odisha tomorrow. The Met Department further predicted a gradual rise in minimum temperatures by about 2 degree Celsius over northwest and central India during the next two days.

PAKISTAN-BLASPHEMY LAWS:

The abuse of blasphemy laws in Pakistan and the politicisation of Islamophobia in Western democracies reflect a shared strategy designed to silence criticism, safeguard extremist ideologies, and deflect accountability, according to a report. It added that both mechanisms undermine public understanding of religion and fuel social polarisation, while the actual perpetrators of violence weaponise faith to pursue their agendas. The report published in Pakistan Christian Post said,

radical extremist groups have increasingly found ways to exploit both legal frameworks and social narratives to protect violent ideologies and evade scrutiny. The report stressed that blasphemy allegations in Pakistan disproportionately affect religious minorities. It added that in western countries, the term Islamophobia is sometimes politicised to shield extremist actors from criticism and accountability.

REV. WPL-CRICKET RESULT:

In Women's Premier League (WPL) Cricket, UP Warriorz defeated Mumbai Indians by 22 runs at Dr. DY Patil Sports Academy in Navi Mumbai. Chasing a target of 188 runs, Mumbai Indians could manage only 165 for six in stipulated 20 overs. Earlier, Put into bat, UP Warriorz had scored 187 for eight wickets in stipulated 20 overs. Mumbai Indians won the toss and opted to bowl first. In another match today, Delhi Capitals have set a target of 167 runs for Royal Challengers Bengaluru at the same venue. Delhi Capitals were all out for 166 in 20 overs. Royal Challengers Bengaluru won the toss and opted to bowl first.